

వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మూసాపేట లోని పాఠశాల విద్యార్థులు జాతీయ గేయాన్ని శనివారం సామూహికంగా ఆలపించారు. అనంతరం విద్యార్థులు వందేమాతరం ఆకారంలో కూర్చుని తమ దేశభక్తిని చాటుకున్నారు.

- కూకట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే, కార్పొరేటర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి: జనగామ ఎమ్మెల్యే

కూకట్‌పల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక నేపథ్యంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డితో కలిసి ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఎర్రగడ్డలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేపీహెచ్‌బీలో లక్ష బిల్వార్చన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని సిద్ధివినాయక భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తీకమాస మహోత్సవంలో భాగంగా ఆదివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గూడూరి శేఖర్‌రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కాంతారావు

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

● మాధవరం కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపకుడు మాధవరం కాంతారావు ఆకాంక్షించారు. ఈ మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛభారత్ అభియాన్ కన్వీనర్ పవన్ ఆధ్వర్యంలో ఏడోఫేజ్‌లోని గీతాంజలి స్కూల్‌లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తోట రమేశ్, రేవతి, ప్రవీణ్, అభిలాష్, సమీర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించిన బీజేపీ నాయకులు

## దేశభక్తిని రగిల్చిన 'వందేమాతరం'

### బీజేపీ కార్యవర్గసభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు

కూకట్‌పల్లి, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో దేశభక్తిని రగిలించిందని కూకట్‌పల్లి బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతరావు అన్నారు. బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వదేశీ ఉద్యమానికి వందేమాతర గీతం ఊపిరి పోసిందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, అర్సనపల్లి సూర్యరావు, కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో కలెక్టర్ హరిచందన

## ఆట, పాటల్లోనూ రాణించాలి: కలెక్టర్ హరిచందన

హైటెకొసిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటల్లోనూ రాణించాలని హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీచ్‌ఫర్ ఛేంజ్ అనే స్వచ్ఛంద సంస్థ బాలలకు చిత్రలేఖనం, సంగీతం, నృత్య పోటీలను నిర్వహించింది. మైండ్‌స్పేస్ వద్ద ఉన్న పెగా సిస్టిమ్స్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ దాసరి హరిచందన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నటుడు సుమంత్ అశ్విన్, పెగా ఇండియా సంస్థ లీగల్ హెడ్ డా.ధరణికోట సుయోధన్ తదితరులు పాల్గొన్నారు.

# 300 మీటర్ల పొడవు.. ముప్పు తిప్పలే!

● గుంతలమయంగా పైప్‌లైన్ రోడ్డు

● రాకపోకలకు వాహనదారుల యాతన

● దెబ్బతింటున్న వాహనాలు

ఆంధ్రజ్యోతి ఫోకస్



గోపాల్‌నగర్-హఫీజ్‌పేట మధ్య ధ్వంసమైన రోడ్డు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల మధ్య రాకపోకలకు జాతీయ రహదారి తర్వాత ప్రధాన మార్గంగా మంజీరా పైప్‌లైన్ రోడ్డును చెప్తారు. అయితే, ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డులో గోపాల్‌నగర్-హఫీజ్‌పేట మధ్య 300 మీటర్ల పొడవున ఈ రోడ్డు ధ్వంసమైంది. అడుగడుగునా గుంతలు పడి అధ్వానంగా మారడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు నరకయాతన పడుతున్నారు. పైప్‌లైన్ రోడ్డులో ఒక్క పక్క రైల్వే లైన్, మరోపక్క జలమండలి తాగునీటి లైన్ ఉంది. అక్కడి వరకు 80 అడుగుల రోడ్డు ఉన్నా.. ఆ కాస్త మాత్రం 30 అడుగులకు మించి లేదు. దాన్ని కూడా పూర్తిగా అందుబాటులోకి తేవడంలో ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అక్కడ ఉన్న 20 అడుగుల తారు రోడ్డును కూడా బాగుచేయకపోవడంతో వాహన దారుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇది దగ్గరి దారి కావడంతో నిత్యం ఐటీ ఉద్యోగులతో పాటు వేల మంది వాహనదారులు ఈ రోడ్డును వినియోగిస్తున్నారు. సమయం, ఇంధనం ఆదా అవుతుందని ఈ మార్గంలో ప్రయాణించే వారు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనాలు దెబ్బతినడం వల్ల ఎక్కువ ఆర్థిక భారం పడుతోందని శ్రీలాపార్క్‌ప్రైడ్‌లో ఉండే ఐటీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన ఆ మార్గంలో తారును పూర్తిగా తొలగించి రోడ్డును పునరుద్ధరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని వాహనదారులు చెబుతున్నారు.



## గొప్ప ఆవిష్కరణలన్నీ భారతీయులు కనుగొన్నవే

### జేఎన్‌టీయూ అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్





జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న జేఎన్‌టీయూ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, ఎన్ఐటీ ప్రొఫెసర్ హరికృష్ణ తదితరులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా వెలుగు చూసిన ఎన్నో గొప్ప ఆవిష్కరణలను విదేశీయుల కంటే ముందుగా భారతీయ శాస్త్రవేత్తలు కనుగొన్నారని, తగిన సాక్ష్యాధారాలతో ఇప్పుడిపుడే అవన్నీ వెలుగులోకి వస్తున్నాయని జేఎన్‌టీయూ అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ అన్నారు. 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' అంశంపై మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎంఆర్‌ఈసీ) శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ మాట్లాడుతూ, కోపర్నికస్, గెలీలియో, ఎడిసన్, న్యూటన్ వంటి విదేశీ శాస్త్రవేత్తలు కనుగొన్న విషయాలెన్నో వారికంటే ముందే భారతీయ శాస్త్రవేత్తలు వెల్లడించినట్లుగా ఇటీవల అమెరికన్ జర్నల్‌లో ప్రచురితం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సమగ్రత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు భారత జ్ఞాన వ్యవస్థ(ఐకేఎస్) దోహదపడుతుందన్నారు.

అంతటి ప్రాముఖ్యత కలిగిన భారత జ్ఞాన వ్యవస్థ(ఐకేఎస్) సబ్జెక్టును మొక్కుబడిగా కాకుండా శ్రద్ధగా చదివించేలా, జేఎన్‌టీయూ ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్న ఆర్ 25 రెగ్యులేషన్స్‌లో క్రెడిట్ కలిగిన కోర్సుగా చేశామన్నారు. ఐకేఎస్ సబ్జెక్టును బోధించే ఫ్యాకల్టీకి యూనివర్సిటీలోని ఎంఎంటీటీసీ(మదన్‌మోహన్ మాళవీయ టీచర్ ట్రైనింగ్ సెంటర్) ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. వర్క్‌షాప్ ప్రారంభ కార్యక్రమంలో భారతీయ దేవాలయాల శైలిపై ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ పి.హరికృష్ణ, ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం పాత్రపై డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వేద గణితంలోని ప్రాథమిక సూత్రాలపై శ్రీహర్ష శర్మ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఈసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం అశోక్, ఐకేఎస్ సెల్ కన్వీనర్ సరితా కుమారి పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 35, బెండకాయ 45, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 65, గోబిపువ్వు 30, దొండకాయ 50, చిక్కుడు కాయ 50, గోరుచిక్కుడు 70, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 20, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 50, ఉల్లిపొరక 60, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## నేడు 'శ్రీలా వనం మనం'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ శ్రీలాపార్క్‌ప్రైడ్‌లో ఆదివారం 'శ్రీలా వనం మనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, కాలనీవాసుల మధ్య ఐక్యత, ఆనందం పెంపొందించేందుకు ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కాలనీలోని సెంట్రల్ పార్కులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ భోజనం, వినోదాత్మక ఆటల పోటీలు, నివాసితుల పరస్పర పరిచయ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కాలనీవాసులు అంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### శెట్టిబలిజ ఆధ్వర్యంలో..

కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం శెట్టిబలిజ వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి వనభోజనాలు ప్రారంభమవుతాయన్నారు. శెట్టిబలిజ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.

## జేఎన్‌టీయూలో కొత్తగా ఎన్‌సీసీ యూనిట్

### ఇంజనీరింగ్ విద్యార్థులతో సీనియర్ వింగ్ ఏర్పాటుకు రిజిస్ట్రార్ గ్రీన్‌సిగ్నల్

### 100 లేదా 120మందితో తొలిబ్యాచ్



ఎన్‌సీసీ సీనియర్ వింగ్ క్యాడెట్స్ (ఫైల్)

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సమగ్రాభివృద్ధిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు నగరంలోని జేఎన్‌టీయూ కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎంతోకాలం తర్వాత నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) సీనియర్ వింగ్‌ను స్థాపించాలని నిర్ణయించింది. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి వినతి మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్‌సీసీ యూనిట్ స్థాపనకు, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారిని నియమించుకునేందుకు అనుమతిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీచేశారు. సేవా దృక్పథానికి అనుగుణంగా, విశ్వవిద్యాలయ కళాశాలలో క్రమశిక్షణను పెంపొందించడానికి ఎన్‌సీసీ యూనిట్ దోహదం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాజా ఉత్తర్వుల మేరకు సికింద్రాబాద్ గ్రూప్‌లోని 4వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో సీనియర్ వింగ్ యూనిట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాగా, నాయకత్వ లక్షణాలను, జాతీయ సేవా స్ఫూర్తిని అందింపుచ్చుకునేందుకు సుమారు 400మంది విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడానికి ఆసక్తిని ఇప్పటికే వ్యక్తం చేశారు. వచ్చే వారంలో ప్రారంభం కానున్న తొలిబ్యాచ్‌కు 100నుంచి 120మందికి (60 శాతం అబ్బాయిలు, 40 శాతం అమ్మాయిలకు) అవకాశం కల్పించనున్నారు.

### సీనియర్ వింగ్ ఏర్పాటుకు అంతా సిద్ధం



జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల వంద ఎకరాల సువిశాలమైన క్యాంపస్ ను కలిగి ఉంది. యూనివర్సిటీ కాలేజీలో ప్రస్తుతం 6 వేల మందికి పైగా ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. సెల్ఫ్-ఫైనాన్సింగ్ పథకం కింద సీనియర్ వింగ్‌ను నిర్వహించడానికి ఇంజనీరింగ్ కళాశాల పూర్తిగా సిద్ధంగా ఉంది. యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ అనుమతి మేరకు ఎన్‌సీసీ యూనిట్‌కు అవసరమైన శిక్షణా మైదానాలు, థియరీ సెషన్ల కోసం తరగతి గదులు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్‌కు వేతనం, అవసరమైన సౌకర్యాలను కల్పిస్తాం. ఎన్‌సీసీ సీనియర్ వింగ్ యూనిట్ ప్రారంభంతో స్టూడెంట్స్ డెవలప్‌మెంట్‌తో పాటు సమాజంతో సత్సంబంధాలు, యూనివర్సిటీకి సంస్థాగతంగా మంచిపేరు వస్తుందని భావిస్తున్నాం.

- డాక్టర్ జీవీ నర్సింహారెడ్డి, జేఎన్‌టీయూ కాలేజీ ప్రిన్సిపాల్



అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

## జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ అభ్యర్థుల కిటకిట

● ధ్రువపత్రాల పరిశీలనకు 92 శాతం మంది హాజరు

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌డీ అభ్యర్థులు భారీ సంఖ్యలో హాజరుకావడంతో శనివారం జేఎన్‌టీయూ అడ్మిషన్ల విభాగం కిటకిటలాడింది. పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియలో భాగంగా గత గురువారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన చేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ విభాగాలకు చెందిన మొత్తం 307 మందికిగాను, 287మంది (92.18శాతం) అభ్యర్థులు హాజరై హాజరయ్యారని అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు. ఆదివారం కూడా మరికొన్ని ఇంజనీరింగ్ విభాగాల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని, గత మూడు రోజుల్లో ఏదేని కారణం వల్ల హాజరు కాలేకపోయిన అభ్యర్థులు ఆదివారం జేఎన్‌టీయూకు వచ్చి తమ ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకోవచ్చని అన్నారు. కాగా, గత నోటిఫికేషన్‌లో ఎంఎస్సీ లేదా ఎంసీఏ తర్వాత ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థులను పీహెచ్‌డీ ప్రవేశాలకు అర్హులుగా పరిగణించగా, ఈ దఫా వారికి అవకాశం లేదని సిబ్బంది పేర్కొనడం యూనివర్సిటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### పగలు వ్యాపారాలు..

# రాత్రి అసాంఘిక కార్యకలాపాలు

● నల్లగండ్ల ఫ్లైఓవర్ కింద తిష్ట వేస్తున్న మందుబాబులు, గంజాయి బ్యాచ్

● వలస జీవులు, యాచకులకు నివాసంగా మారిన బ్రిడ్జి ప్రాంగణం

● మద్యం మత్తులో పాదచారులు, వాహనదారులపై నిత్యం దాడులు

● పోలీస్ నిఘా పెంచాలని కోరుతున్న స్థానికులు





నల్లగండ్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి కింది ప్రాంతం

ఖేల్‌కాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నల్లగండ్ల ఫ్లైఓవర్ కింది ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. నిత్యం పాదచారులు, వాహనదారుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారడంతో నిత్యం చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంపై నిఘా లేకపోవడం, పోలీస్ పెట్రోలింగ్ సక్రమంగా జరగకపోవడం వల్లే బ్రిడ్జి కింద అక్రమ నివాసాలు, పార్కింగ్‌కు నిలయంగా మారింది. పగలు బ్రిడ్జి కింద వీధి వ్యాపారాలు చేస్తుండగా రాత్రి సమయాల్లో మద్యం తాగేవారికి అడ్డాగా తయారైయింది. భిక్షాటన చేసేవారు, వలస జీవులు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని రాత్రి సమయాల్లో గంజాయి, మద్యం తాగి రాకపోకలు సాగించేవారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో స్థానికులు అటువైపు వెళ్లాలంటనే జంకుతున్నారు. కొందరైతే గంజాయి మత్తులో పాదచారులు, వాహనాదారులపై దాడులకు పాల్పడుతున్నారు. మరోవైపు లారీలు, ట్రక్‌లను అక్రమ పార్కింగ్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ నిఘా పెంచి ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సుందరీకరించాలి

నల్లగండ్లలోని ఫ్లైఓవర్ కింద అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో పాదచారులు ఇటువైపు రావాలంటే భయపడుతున్నారు. గంజాయి తాగేవారికి, పేకాట ఆడేవారికి స్థావరంగా మారింది. ఫ్లైఓవర్ కింది ప్రాంగణ మంతా ఆక్రమణకు గురైంది. ఆక్రమణలు తొలగించి నిఘాను పటిష్టం చేయాలి. బ్రిడ్జి కింద సుందరీకరణ పనులు చేపడితే అక్రమాలను అరికట్టవచ్చు.

- జి.మోహన్‌గౌడ్, మాజీ కౌన్సిలర్, ఎంఐజీకాలనీ



విజేతలతో కలెక్టర్ హరిచందన

## ఆట, పాటల్లోనూ రాణించాలి: కలెక్టర్ హరిచందన

**హైటెక్‌సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటల్లోనూ రాణించాలని హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీచ్‌ఫర్ ఛేంజ్ అనే స్వచ్ఛంద సంస్థ బాలలకు చిత్రలేఖనం, సంగీతం, నృత్య పోటీలను నిర్వహించింది. మైండ్‌స్పేస్ వద్ద ఉన్న పెగా సిస్టిమ్స్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ దాసరి హరిచందన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నటుడు సుమంత్ అశ్విన్, పెగా ఇండియా సంస్థ లీగల్ హెడ్ డా.ధరణికోట సుయోధన్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన డ్రైనేజీ నిర్మాణం



డ్రైనేజీ నిర్మించాల్సిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**హైదర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ ఇంద్రానగర్ కాలనీలో నూతన డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. నూతన డ్రైనేజీని నిర్మించాలని స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. స్పందించిన ఆయన శనివారం కాలనీలో పర్యటించి డ్రైనేజీ వేయాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సుమారు 70మీటర్ల పొడవున ఉండే డ్రైనేజీ లైన్‌కు అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన వెంట పోశెట్టిగౌడ్, జోగిపేట భాస్కర్, బాలరాజు, రవీందర్, శివ ఉన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు సతీష్‌రావు

## సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

**హైదర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీవనంలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల, మేడ్చల్ జిల్లా భాగ్యనగర్ సమితి మహానారాయణసేవా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సత్యసాయిబాబా సమితి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



సీపీఆర్ చేసే విధానాన్ని వివరిస్తున్న వైద్యులు

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**హైదర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహన నగర్ కమ్యూనిటీహాల్‌లో శనివారం నిజాంపేటలోని శ్రీశ్రీహోలిస్టిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన వారికి వైద్యులు షుగర్, ఈసీజీ, బీపీ, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం సీపీఆర్‌పై వైద్యులు అవగాహన కల్పించారు.

## తమ్ముడికుంట చెరువుకు కొత్త రూపు

- హైడ్రాకు స్థానికుల కృతజ్ఞతలు

**హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** మాదాపూర్‌లోని తమ్ముడికుంట చెరువు రూపురేఖలు మార్చిన హైడ్రాకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు ఆ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉండేదని, దోమలు స్వైర విహారం చేసేవని వారు చెప్పారు. అలాంటి తమ్ముడికుంట చెరువు రూపురేఖలను హైడ్రా మార్చిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ వచ్చి ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అదే విధంగా అల్మాస్‌గూడ బోయపల్లి ఎన్‌క్లేవ్ కాలనీలో లేఔట్ ప్రకారం ఉన్న రోడ్లు, పార్కులను హైడ్రా కాపాడిందంటూ స్థానికులు ర్యాలీ నిర్వహించారు.



బోరబండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంగళరావు

## మాగంటి సునీతకు మద్దతుగా ప్రచారం

**హైదర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు శనివారం బోరబండలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత కుమార్తెతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌దే విజయం: సాయిబాబా



సుల్తాన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సాయిబాబా తదితరులు

**రాయదుర్గం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పగలు వ్యాపారాలు..

# రాత్రి అసాంఘిక కార్యకలాపాలు

- నల్లగండ్ల ఫ్లైఓవర్ కింద తిష్ఠ వేస్తున్న మందుబాబులు, గంజాయి బ్యాచ్
- వలస జీవులు, యాచకులకు నివాసంగా మారిన బ్రిడ్జి ప్రాంగణం
- మద్యం మత్తులో పాదచారులు, వాహనదారులపై నిత్యం దాడులు
- పోలీస్ నిఘా పెంచాలని కోరుతున్న స్థానికులు



**ఖేల్‌కాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** నల్లగండ్ల ఫ్లైఓవర్ కింది ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. నిత్యం పాదచారులు, వాహనదారుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారడంతో నిత్యం చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంపై నిఘా లేకపోవడం, పోలీస్ పెట్రోలింగ్ సక్రమంగా జరగకపోవడం వల్లే బ్రిడ్జి కింద అక్రమ నివాసాలు, పార్కింగ్‌కు నిలయంగా మారింది. పగలు బ్రిడ్జి కింద వీధి వ్యాపారాలు చేస్తుండగా రాత్రి సమయాల్లో మద్యం తాగేవారికి అడ్డాగా తయారైయింది. భిక్షాటన చేసేవారు, వలస జీవులు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని రాత్రి సమయాల్లో గంజాయి, మద్యం తాగి రాకపోకలు సాగించేవారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో స్థానికులు అటువైపు వెళ్లాలంటనే జంకుతున్నారు. కొందరైతే గంజాయి మత్తులో పాదచారులు, వాహనాదారులపై దాడులకు పాల్పడుతున్నారు. మరోవైపు లారీలు, ట్రక్‌లను అక్రమ పార్కింగ్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ నిఘా పెంచి ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



నల్లగండ్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి కింది ప్రాంతం

**సుందరీకరించాలి**

నల్లగండ్లలోని ఫ్లైఓవర్ కింద అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో పాదచారులు ఇటువైపు రావాలంటే భయపడుతున్నారు. గంజాయి తాగేవారికి, పేకాట ఆడేవారికి స్థావరంగా మారింది. ఫ్లైఓవర్ కింది ప్రాంగణ మంతా ఆక్రమణకు గురైంది. ఆక్రమణలు తొలగించి నిఘాను పటిష్ఠం చేయాలి. బ్రిడ్జి కింద సుందరీకరణ పనులు చేపడితే అక్రమాలను అరికట్టవచ్చు.

*- జి.మోహన్‌గౌడ్, మాజీ కౌన్సిలర్, ఎంఐజీకాలనీ*



కేకు కట్ చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట్రావుతో పార్టీ నాయకులు



పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న మిర్యాల ప్రీతం తదితరులు

# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**చందానగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** చందానగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్‌గౌడ్, వెంకట్రావులు అన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్, నాయకులు సునీతా ప్రభాకర్‌రెడ్డి, దొంతి శేఖర్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాల ప్రీతం ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ నాయకుడు మిర్యాల ప్రీతం ఆధ్వర్యంలో తారానగర్ వీకర్ సెక్షన్‌లో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులతో కలిసి కేకు కట్‌చేసి, స్వీట్లు, బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎళ్లవేళలా అండగా ఉంటుందని ప్రీతం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, రాకేశ్, శ్రీను, కాలనీవాసులు పాల్గొన్నారు. అదే విధంగా రెడ్డి కాలనీ వీకర్ సెక్షన్‌లో మాజీ కౌన్సిలర్ సునీతా ప్రభాకర్‌రెడ్డి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**భూదేవి హిల్స్‌లో..**

**హైదర్‌నగర్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్ కాలనీలో కే.చెన్నయ్య, కాలనీ వాసుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీలో నాభిశిల వద్ద రేవంత్‌రెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు సమ్మారెడ్డి, రాందాస్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, పోశెట్టిగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరి, సత్యనారాయణ, స్వామి, నరేందర్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చెరువుల సంరక్షణ అందరి బాధ్యత: ఎమ్మెల్యే గాంధీ



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు శ్రీనివాసరావు, శ్రీకాంత్

**మియాపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ లోని గుర్నాథమ్ చెరువు, భాగంనెక్సస్ సెలక్ట్ మాల్స్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చెరువుల పునరుద్ధరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మియపూర్ డివిజన్‌లోని పటేల్‌చెరువు, గుర్నాథమ్‌చెరువు, మక్తా మహబూబ్ పెట్‌లోని పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువులకు మహర్దశ కల్పిస్తామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభిత వనంలుగా తీర్చిదిద్దుతామన్నారు. చెరువుల పునరుద్ధరణకు సహకరిస్తున్న మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు దేవుళ్లతో సమానమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**హైదర్‌నగర్:** పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం 30 మంది లబ్ధిదారులకు రూ.11.73లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసరావు, శ్రీకాంత్, నాయకులు ప్రసాద్, సైదేశ్వర్, అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

**వేంకటేశ్వర స్వామి కల్యాణంలో..**

**చందానగర్:** చందానగర్ డివిజన్‌లోని సాయిరాఘవ అపార్టుమెంట్‌లో శనివారం వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నరేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం



వెంగళ్‌రావ్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

**మియాపూర్, (ఆంధ్రజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం ఖాయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆమె వెంగళరావు డివిజన్‌లో పార్టీ ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు మట్టా దయానంద్, విజయకుమార్, పెనుబల్లి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర లంబాడ ఫౌండేషన్ అధ్యక్షుడు మాలోతు రాధాకృష్ణతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

**● నవీన్‌ను కలిసిన వినోదరావు**



కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజక వర్గ నాయకులతో కలిసి పార్టీ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోదరావు ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను శనివారం కలిశారు.

- మియాపూర్, (ఆంధ్రజ్యోతి)

# గొప్ప ఆవిష్కరణలన్నీ భారతీయులు కనుగొన్నవే

- జేఎన్‌టీయూ అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్



జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న జేఎన్‌టీయూ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్

**హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా వెలుగు చూసిన ఎన్నో గొప్ప ఆవిష్కరణలను విదేశీయుల కంటే ముందుగా భారతీయ శాస్త్రవేత్తలు కనుగొన్నారని, తగిన సాక్ష్యాధారాలతో ఇప్పుడిపుడే అవన్నీ వెలుగులోకి వస్తున్నాయని జేఎన్‌టీయూ అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ అన్నారు. 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' అంశంపై మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎంఆర్ఈసీ) శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌కు కామాక్షి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కోపర్నికస్, గెలీలియో, ఎడిసన్, న్యూటన్ వంటి విదేశీ శాస్త్రవేత్తలు కనుగొన్న విషయాలెన్నో వారికంటే ముందే భారతీయ శాస్త్రవేత్తలు వెల్లడించినట్లుగా ఇటీవల అమెరికన్ జర్నల్‌లో ప్రచురితం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సమగ్రత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు భారత జ్ఞాన వ్యవస్థ(ఐకేఎస్) దోహదపడుతుందన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన భారత జ్ఞాన వ్యవస్థ(ఐకేఎస్) సబ్జెక్టును మొక్కుబడిగా కాకుండా శ్రద్ధగా చదివించేలా, జేఎన్‌టీయూ ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్న ఆర్ 25 రెగ్యులేషన్స్‌లో క్రెడిట్ కలిగిన కోర్సుగా చేశామన్నారు. ఐకేఎస్ సబ్జెక్టును బోధించే ఫ్యాకల్టీకి యూనివర్సిటీలోని ఎంఎంటీటీసీ(మదన్‌మోహన్ మాళవీయ టీచర్ ట్రైనింగ్ సెంటర్) ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. వర్క్‌షాప్ ప్రారంభ కార్యక్రమంలో భారతీయ దేవాలయాల శైలిపై ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ పి.హరికృష్ణ, ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం పాత్రపై డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వేద గణితంలోని ప్రాథమిక సూత్రాలపై శ్రీహర్ష శర్మ ప్రసంగించారు.

## ఎన్‌జీఓలు, దాతలను కలిపే 'కైండ్ ఇండియా'

**హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన దయ, ధాతృత్వం విలువలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కైండ్ ఇండియా సంస్థ గుర్తించబడిన ఎన్‌జీఓలు (నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్), దాతలను ఒకే వేదికపైకి తెచ్చే ఆన్‌లైన్ సేవలను ప్రారంభించింది. అందులో రిజిస్టర్ అయిన అనాథశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ఆలయాలు, విద్యా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వంటి పలు విభిన్న రంగాలకు చెందిన ఎన్‌జీఓలకు దాతలు ఆన్‌లైన్‌లో నేరుగా విరాళాలు అందించవచ్చని కైండ్ ఇండియా ప్రతినిధులు ప్రతాప్, అమర్‌నాథ్‌లు తెలిపారు. వివరాలకు కైండ్ ఇండియా వెబ్‌సైట్‌ను సంప్రదించాలని వారు కోరారు.

## బ్యాడ్మింటన్ ఫైనల్లో రక్షితశ్రీ

**హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్‌లో హైదరాబాద్ అమ్మాయి రక్షితశ్రీ ఫైనల్లో ప్రవేశించింది. శనివారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరిగిన మహిళల సెమీఫైనల్లో రక్షితశ్రీ 15-21, 21-15, 21-10తో శ్రీయపై గెలవగా మరో సెమీస్‌లో పోరులో మానసీ సింగ్ 21-17, 21-13తో సాక్షి ఫోగట్‌పై నెగ్గి ఫైనల్ బెర్త్‌లను ఖాయం చేసుకున్నారు. పురుషుల సింగిల్స్ సెమీస్‌లో మిథున్ మంజునాథ్, జిన్‌పాల్ ఫైనల్లో ప్రవేశించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ రెడ్డి-రిషిక జోడీ, ఇషాన్-ఆరాధన జంట ఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్నాయి.

**● వందేమాతరం గేయాలాపన**



వందేమాతర గేయానికి 150ఏళ్లు పూర్తయిన సందర్భంగా భెల్ పరిపాలన భవనంలో శనివారం అధికారులు, సిబ్బంది జాతీయ గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్ ఈడీ భరణీధర్ రాజా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- ఖేల్‌కాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి)

## అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవం

**చందానగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ డివిజన్‌లో అయ్యప్ప ఆలయ ఏకాదశ వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వాహకులు కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. 416 కేజీల పిండి వంటలతో స్వామివారిని అలంకరించారు. రాత్రి గురుస్వామి ఆధ్వర్యంలో కమలాకర్‌శర్మ మహాపడి పూజ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు ప్రభాకర్‌రెడ్డి, మల్లేష్, శ్రీధర్, శివమణి, దామోదర్, వినయ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకట హర చతుర్థి



పుష్పాలంకరణలో లక్ష్మీగణపతి స్వామి

**చందానగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** సంకటహర చతుర్థిని పురస్కరించుకుని చందానగర్ డివిజన్‌లోని పలు ఆలయాల్లో శనివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, హోమం నిర్వహించారు. లక్ష పుష్పాలతో స్వామిని అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రమణామూర్తి, ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

**రాయదుర్గం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):** గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వట్టినాగులపల్లి గ్రామంలో జరిగింది. గచ్చిబౌలి సీఐ హబీబ్ ఉల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. వట్టి నాగులపల్లి గ్రామంలోని సువర్ణా క్రషర్ కంపెనీలో శుక్రవారం రాత్రి సుమారు 10.30గంటల సమయంలో కార్మికులు వెల్డింగ్ పనులు చేస్తుండగా అక్కడ ఉన్న కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడ పని చేస్తున్న వెస్ట్‌బెంగాల్‌కు చెందిన రూపంసాహా(20), చంచల్ కమీ(19), సూరజ్(25), పూర్ణతరై(21) నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ముగురి పరిస్థితి విషమంగా ఉందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## తవ్వారు సరే.. మరమ్మతులు చేపట్టరా?

షాపూర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి పైప్ లైన్ పనుల కోసమని రోడ్డును తవ్విన అధికారులు పనులు పూర్తయి సంవత్సరాలు అవుతున్నా రోడ్డుకు మరమ్మతు చేయించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్ ఈస్ట్ కాలనీ మూడవ రోడ్డులో మురుగునీటి పైపులైను వేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకు తవ్విన రోడ్డుకు ప్యాచ్‌వర్క్ పనులు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మధ్యలో మట్టి కొట్టుకుపోయి గుంత మరింత పెద్దది అయ్యింది. దీంతో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేందుకు ఇబ్బంది అవుతోంది. కొందరైతే గుంతలో పడిపోతున్నారు. ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డు ప్యాచ్ వర్కు పనులు చేయాలని కోరుతున్నారు.



హెచ్‌ఏఎల్ ఈస్ట్ కాలనీలో తవ్వి వదిలేసిన రోడ్డు

## రోడ్డుపైనే మురుగు కాలువ!

కొంపల్లి మున్సిపాలిటీలోని దూలపల్లికి వెళ్లే జంక్షన్, బస్టాప్‌కు ఎదురుగా గల రోడ్డుపై మురుగు నీరు చిన్నపాటి కాలువలా పారుతోంది. ఎగసి వస్తున్న దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోందని ఆ రోడ్డుపై వెళ్లే పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

-పేట్‌బషీరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి)





సాహస యాత్ర శిబిరానికి ఎంపికైన వలంటీర్లను అభినందిస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి

## జాతీయ స్థాయి సాహస యాత్ర శిబిరానికి ఎంఎల్ఆర్ఐఈటీ కళాశాల వలంటీర్ల ఎంపిక

దుండిగల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎంఎల్ఆర్ఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతూ జాతీ సేవాపథకంలో చేరిన వలంటీర్లు వైష్ణవి, అనురిచిత, సచిన్, వివేక్ హిమాచల్ ప్రదేశ్ లోని మనాలిలో అటల్ బిహారీ వాజ్‌పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటైనీరింగ్ అండ్ అల్లెయిడ్ స్పోర్ట్స్ కళాశాలలో 10 రోజుల పాటు జరిగే జాతీ స్థాయి సాహస యాత్ర శిబిరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాల వలంటీర్లు జాతీయ స్థాయి సాహస శిబిరానికి ఎంపికపై తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. కళా శాల కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి సాహస శిబిరానికి తమ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను, ప్రోగామ్ అధికారి నాయిని ఉదయ్‌రంజన్ గౌడ్‌లను ఆయన అభి నందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ నిర్వాహకులు, వలంటీరీలు ఉన్నారు.



రోడ్డుపై నిలిపిన వాహనాలు

## రోడ్లపై పార్కింగ్‌తో ట్రాఫిక్ జామ్

కుత్బుల్లాపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ రిడ్జ్ టవర్స్ సమీపంలోని ఆర్‌బీఎల్ బ్యాంక్, శోభనా డయాగ్నస్టిక్స్, టిఫిన్ సెంటర్లు, తదితర వ్యాపార సముదాయాల వద్ద రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ప్రధానంగా ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీని వల్ల ప్రయాణికులు, వాహనదారులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక పోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌లను అరికట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బతుకమ్మ బండలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు

## బస్తీల్లో శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణం

గాజులరామారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బస్తీలో ఒకప్పుడు ఎటు చూసినా అడుగులోతు గుంతలతో రోడ్లు అధ్వానంగా ఉండేవి. అధికారులు, నాయకులు చొరవతో నేడు బస్తీలో ఏ మూల చూసినా లక్షల రూపాయలతో కొత్త సీసీ రోడ్లు నిర్మిస్తూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లోని బతుకమ్మ బండ, హనుమాన్ కాలనీల్లో రూ. 36 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఒకప్పుడు రోడ్లు లేక ఇబ్బందులు పడ్డ స్థానికులు తమ ఇళ్ల ముందు నూతన సీసీ రోడ్లు నిర్మిస్తుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫుట్‌పాత్‌లపై పాతుకుపోయారు!

**కాలిబాటను ఆక్రమించి వ్యాపారాలు**

- టీకొట్టు మొదలు పండ్ల దుకాణాల వరకు ఏర్పాటు
- నడిచివెళ్లేందుకు దారిలేక పాదచారులు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు, ట్రాఫిక్ పోలీసులు

గాజులరామారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుచేసి, ప్రధాన రోడ్డులను ఆనుకొని ఉన్న ఫుట్‌పాత్‌లను పాదచారులు నడిచి వెళ్లేందుకు వీలుగా తీర్చిదిద్దుతోంది. అయితే, ఈ ఫుట్‌పాత్‌లను వ్యాపార సముదాయాల వారు ఆక్రమించి, వ్యాపారం చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని ఉషోదయ కాలనీ నుంచి చంద్రగిరినగర్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమించారు. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే పాదచారులు, వాహనదారు ఇబ్బందులు పడుతున్నారు. షాపులకు వచ్చే వారు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డుపైనే ఉంచి వెళ్తుండటంతో రోడ్డు ఇరుకగా మారి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డులో టీ కొట్టు మొదలు కొని పండ్ల వ్యాపారం వరకు అన్ని దుకాణాలు ఫుట్‌పాత్‌లపైనే వెలిశాయి. దీనికి తోడు వారు కూడా ద్విచక్ర వాహనాలను రోడ్డుపై పెట్టి వెళ్తున్నారు. స్థానికులు గతంలో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు సహాయంతో కొన్నింటిని తొలగించి, మరి కొన్నింటిన అలాగే వదిలేశారు. చేసేది ఏమి లేక ఆ డబ్బాలను అలాగే ఉంచాల్సిన పరిస్థితి వచ్చింది. కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఒక్కొక్కటిగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, డబ్బాలు వెలవడం మొదలైంది. అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడాల్సిన ఫుట్‌పాత్‌లను ఎవ్వరూ ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై వెలిసిన డబ్బాలు

### ఆక్రమణలను తొలగించాలి



రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో నడిచివెళ్లేందుకు దారి లేక పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రద్దీగా ఉన్న రోడ్డుపై నడుస్తూ ఒక్కోసారి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లపై షాపులను వేరేచోటికి తరలించి పాదచారులు రాకపోకలు సాగించేందుకు వీలు కల్పించాలని కోరుతున్నా.

- కస్తూరి బాలారాజు, తెలంగాణ ఉద్యమ కారుడు

## ఎక్కడ చూసినా చెత్తే !

పేట్‌బషీరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ హెన్నా చెరువు కట్టపై ఎక్కడ చూసినా చెత్తే కనిపిస్తోంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడంతో కట్టపై చెత్త పేరుకు పోయిందని వాకర్స్ ఆరోపిస్తున్నారు. చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, డెక్క వల్ల దోమలు పెరిగిపోయాయని, ఈ ప్రాంతంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని హెన్నా చెరువు కట్టపై వాకింగ్ చేసే వాకర్స్ వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టపై పేరుకు పోయిన చెత్తను తొలగించాలని వాకర్స్, స్థానికులు కోరుతున్నారు.



చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్త

## నీటి లీకేజీని నివారించలేరా?

నిజాంపేట కార్పొరేషన్ రాజీవ్‌గాంధీ నగర్ కాలనీ మూల మలుపు వద్ద కొన్ని నెలలుగా తాగు నీటి పైప్‌లైన్ వాల్ లీకై నీరంతా వృథాగా పోతోంది. నీటి వృథాను అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు నీరు పారుతుండటంతో ఆ ప్రాంతంలో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. దీంతో అధికారులు నీటి లీకేజీని నివారించ లేరా అని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు రాజీవ్ గాంధీనగర్ కాలనీ మూల మలుపు వద్ద నీటి లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. -నిజాంపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి)



## నేడు కేపీహెచ్‌బీలో లక్ష బిల్వార్చన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని సిద్ధివినాయక భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తీకమాస మహోత్సవంలో భాగంగా ఆదివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గూడూరి శేఖర్‌రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు



యూనిక్ స్కూల్ భవనం సమీపంలో కంకర తేలిన రోడ్డు



మోరీపై వేసిన స్లాబ్ కూలిపోవడంతో ఏర్పడిన గుంత

## శిథిలమైన రోడ్డుతో ప్రమాదాలు

కుత్బుల్లాపూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామ్‌రెడ్డినగర్‌లో అంతర్గత రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇంటి నెంబర్ 8-174 నుంచి యూనిక్ స్కూల్ వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తేలింది. ఈ రోడ్డు నుంచి పద్మానగర్ ఫేజ్-1కు వెళ్లే మూల మలుపులో వద్ద మోరీపై వేసిన స్లాబ్ కూలిపోయి గుంత ఏర్పడింది. వాహనదారులు అటుగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతు చేయించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీవనంలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల, మేడ్చల్ జిల్లా భాగ్యనగర్ సమితి మహానారాయణసేవా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సత్యసాయిబాబా సమితి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




సోమేశ్వర జ్యువెలరీ షాపు ఇదే



పక్క షట్టర్ నుంచి సోమేశ్వర జ్యువెలరీ గోడకు దొంగలు వేసిన రంధ్రం

## బౌరంపేటలో జ్యువెలరీ షాపులో చోరీ

- 18 కేజీల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు

దుండిగల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేటలోని సోమేశ్వర జ్యువెలరీ షాపులో దొంగలుపడి 18 కేజీల వెండి దోచుకెళ్లారు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. బౌరంపేట గ్రామానికి చెందిన సోమేశ్వర్ అనే వ్యక్తి బౌరంపేట నుంచి శంభీపూర్‌కు వెళ్లే మధ్యలో ఓక్రిడ్జి స్కూల్‌కు ఎదురుగా ఉన్న కాలనీలో షట్టర్ అద్దెకు తీసుకొని సోమేశ్వర జ్యువెలరీ పేరుతో కొన్నేళ్లుగా షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 8 గంటలకు అతను షాపు మూసివేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి పక్క షట్టర్ నుంచి గోడకు కన్నం వేసి జ్యువెలరీ షాపులోకి చొరబడ్డ దొంగలు షాపులో ఉన్న 18 కిలోల వెండి ఆభరణాలు అపహరించుకెళ్లారు. శనివారం ఉదయం షాపులో పనిచేసే అరుణ్ కుమార్ అనే వ్యక్తి షాపు తెరిచి చూడగా పక్క షట్టర్ నుంచి జ్యువెలరీ షాపు గోడకు కన్నం వేసి ఉంది. వెంటనే అతను యజమానికి సమాచారం ఇవ్వగా, ఆయన దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వివరాలు సేకరించి, సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఇలా ఉండగా, శుక్రవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు పక్క షట్టర్‌ను కిరాయికి తీసుకున్నామని, ఆ షట్టర్‌ను శుభ్రం చేసుకుంటామని జ్యువెలరీ షాపు యజమానికి చెప్పారని, వారే కచ్చితంగా ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జేఎన్‌టీయూలో కొత్తగా ఎన్‌సీసీ యూనిట్

- ఇంజనీరింగ్ విద్యార్థులతో సీనియర్ వింగ్ ఏర్పాటుకు రిజిస్ట్రార్ గ్రీన్‌సిగ్నల్
- 100 లేదా 120మందితో తొలిబ్యాచ్

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సమగ్రాభివృద్ధిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు నగరంలోని జేఎన్‌టీయూ కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎంతోకాలం తర్వాత నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) సీనియర్ వింగ్‌ను స్థాపించాలని నిర్ణయించింది. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి వినతి మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్‌సీసీ యూనిట్ స్థాపనకు, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారిని నియమించుకునేందుకు అనుమతిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీచేశారు. సేవా దృక్పథానికి అనుగుణంగా, విశ్వవిద్యాలయ కళాశాలలో క్రమశిక్షణను పెంపొందించడానికి ఎన్‌సీసీ యూనిట్ దోహదం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాజా ఉత్తర్వుల మేరకు సికింద్రాబాద్ గ్రూప్‌లోని 4వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో సీనియర్ వింగ్ యూనిట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాగా, నాయకత్వ లక్షణాలను, జాతీయ సేవా స్ఫూర్తిని అందిపుచ్చుకునేందుకు సుమారు 400మంది విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడానికి ఆసక్తిని ఇప్పటికే వ్యక్తం చేశారు. వచ్చే వారంలో ప్రారంభం కానున్న తొలిబ్యాచ్‌కు 100నుంచి 120మందికి (60 శాతం అబ్బాయిలు, 40 శాతం అమ్మాయిలకు) అవకాశం కల్పించనున్నారు.



ఎన్‌సీసీ సీనియర్ వింగ్ క్యాడెట్స్ (ఫైల్)

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- స్వచ్ఛభారత్' వ్యవస్థాపకుడు కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపకుడు మాధవరం కాంతారావు ఆకాంక్షించారు. ఈ మేరకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛభారత్ అభియాన్ కన్వీనర్ పవన్ ఆధ్వర్యంలో ఏడోఫేజ్‌లోని గీతాంజలి స్కూల్‌లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తోట రమేశ్, రేవతి, ప్రవీణ్, అభిలాష్, సమీర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపకుడు కాంతారావు

# ట్రేడ్ లైసెన్స్ లేకుండానే హాస్టల్స్!

- ప్రభుత్వ ఆదాయానికి నిర్వాహకుల గండి
- నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చిన్న దుకాణాల నుంచి షాపింగ్ మాల్స్ వరకు ఏ వ్యాపారం నిర్వహించినా తప్పని సరిగా పురపాలక సంఘం నుంచి వ్యాపార అనుమతి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి. వ్యాపార సముదాయం ముందు ఉన్న రహదారులను బట్టి ప్రభుత్వం రుసుము విధిస్తుంది. దుకాణదారులు కొలతలు వేయించుకొని ఎస్ఎఫ్‌టీకి 5,4,3 రూపాయల వరకు పన్ను చెల్లించి ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్‌ను పురపాలక సంఘం నుంచి తీసుకోవాలి. అయితే, కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో కొత్త కొత్త కాలనీలు రావడంతో ఆ ప్రాంతం వాణిజ్య కేంద్రాలకు నిలయంగా మారింది. దీంతో తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారం చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ పలువురు వాటిని తుంగలో తొక్కి వ్యాపారాలు చేసుకుంటున్నారు

●. పురపాలక సంఘం పరిధిలోని దూలపల్లి, కొంపల్లి సెంట్రల్ పార్కు , జయబేరి, సాయినగర్, ఎన్‌సీఎల్ నార్త్ తదితర ప్రాంతాల్లో దాదాపు 55 వసతి గృహాలున్నాయి. వీటిలో 7, 8 తప్ప మిగతా హాస్టళ్లను ట్రేడ్ లైసెన్స్ లేకుండానే 3,4 అంతస్తుల భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటి యజమానులు వసతి గృహంలో ఉంటున్న వారి వద్ద డబ్బులు దండుకుంటూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వసతి గృహాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడి కారణంగానే కొందరు అధికారులు వసతి గృహాల నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోకపోయినా చూసీ చూడనట్టు వదిలేస్తున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ట్రేడ్ లైసెన్స్ లేని వసతి గృహాలతో పాటు చిన్న షాపుల నుంచి షాపింగ్ మాల్స్ వరకు ఎన్ని ఉన్నాయో గుర్తించి వారంతా ట్రేడ్‌లైసెన్స్ తీసుకుని ప్రభుత్వ ఆదాయం పెంచేలా అధికారులు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.



కొంపల్లి మున్సిపల్ కార్యాలయం

## కండక్టర్‌పై దాడి .. కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):విధి నిర్వహణలో ఉన్న కండక్టర్‌పై దాడి చేసిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ నుంచి సుచిత్ర వైపు వస్తున్న ఆర్టీసీ బస్సులో సీనియర్ సిటిజన్స్ సీటులో కూర్చున్న విద్యార్థినిని తనకు సీటు ఇవ్వాలని అడగడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. బస్సు కండక్టర్ ఉదయ్‌కిరణ్ కూడా సీనియర్ సిటిజన్‌కు సీటు ఇవ్వాలని చెప్పడంతో కోపోద్రిక్తురాలైన విద్యార్థిని వేరేవారికి ఫోన్ చేసి పిలిపించింది. ద్విచక్ర వాహనం (టీఎస్ 07జేటీ 2167)పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బస్సును అడ్డగించి కండక్టర్‌పై దాడి చేశారు. తర్వాత బస్సు దిగి ముగ్గురూ బైక్‌పై వెళ్లిపోయారు. ఈనెల 7న జరిగిన ఈ ఘటనపై కండక్టర్ ఉదయ్ కిరణ్ తన విధులకు ఆటంకం కలిగించి దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.